# ఇండియన్ పాలిటీ

## భారత పార్లమెంట్

1. 'రాష్ట్రపతి, పార్లమెంట్ ఉభయ సభలు కేంద్ర శాసన నిర్మాణ శాఖలో అంతర్భాగాలు' - అని తెలిపే ఆర్టికల్ ఏది?
   1) 77 2) 78 3) 79 4) 80

2. రాజ్యసభ, లోక్‌సభ సభ్యత్వానికి సంబంధించి కనిష్ఠ వయోపరిమితులు వరుసగా .... సంవత్సరాలు.
   1) 25, 30 2) 30, 35 3) 30, 25 4) 35, 25

3. పార్లమెంట్ సభ్యుడు సభ అనుమతి లేకుండా వరుసగా ఎన్ని రోజులు సమావేశానికి గైర్హాజరైతే అతడి సభ్యత్వం రద్దవుతుంది?
   1) 30 2) 60 3) 90 4) 120

4. రాజ్యసభ సభ్యులను ఎన్నుకునే పద్ధతి ఏది?
   1) సార్వజనీన వయోజన ఓటింగ్ పద్ధతి
   2) దామాషా పద్ధతి (Proportional representation)
   3) సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు పద్ధతి
   4) 2, 3

5. కొత్తగా ఏర్పడిన లోక్‌సభకు స్పీకర్‌ను ఎన్నుకునే తేదీని నిర్ణయించేది ఎవరు?
   1) భారత రాష్ట్రపతి 2) భారత ఎన్నికల సంఘం
   3) లోక్‌సభలో అధికార పార్టీ నాయకుడు 4) తాత్కాలిక ప్యానెల్ స్పీకర్

6. కిందివాటిలో భారత పార్లమెంట్ గురించి సరిగా పేర్కొన్నవాటిని గుర్తించండి.
   A) రాజ్యాంగంలోని అయిదో భాగంలో ఆర్టికల్స్ 79 నుంచి 122 దీని గురించి వివరిస్తాయి.
   B) పార్లమెంట్ అంటే రాజ్యసభ, లోక్‌సభ, రాష్ట్రపతి.
   C) రాజ్యసభ రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది.
   D) మొత్తంమీద దేశ ప్రజలకు లోక్‌సభ ప్రాతినిధ్యం వహిస్తుంది.
   1) A, B, C 2) B, C, D 3) A, B, D 4) A, B, C, D

7. ప్రథమ లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లు వరుసగా...
   1) జి.వి. మౌలాంకర్, హుకుంసింగ్ 2) ఎ. అయ్యంగార్, జి.వి. మౌలాంకర్
   3) ఎ. అయ్యంగార్, హుకుంసింగ్ 4) జి.వి. మౌలాంకర్, ఎ. అయ్యంగార్

8. జతపరచండి:

| | |
|---|---|
| A) కేంద్రపాలిత ప్రాంతాలు, NCT లోక్‌సభ సీట్లు | 1) 4 |
| B) కేంద్రపాలిత ప్రాంతాలు, NCT రాజ్యసభ సీట్లు | 2) 12 |
| C) లోక్‌సభలో నామినేటెడ్ సభ్యుల సంఖ్య | 3) 13 |
| D) రాజ్యసభలో నామినేటెడ్ సభ్యుల సంఖ్య | 4) 2 |

   1) A-3, B-1, C-4, D-2 2) A-2, B-1, C-4, D-3
   3) A-3, B-4, C-1, D-2 4) A-2, B-4, C-1, D-3

9. రాజ్యసభ ఎక్స్‌అఫిషియో ఛైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
   1) రాష్ట్రపతి 2) ఉపరాష్ట్రపతి
   3) అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా 4) ప్రధానమంత్రి



R-15-9-16

**10.** రెండు పార్లమెంట్ సమావేశాల మధ్య గరిష్ఠ కాలపరిమితి ఎన్ని నెలలకు మించకూడదు?

1) రెండు　2) మూడు　3) నాలుగు　4) ఆరు

**11.** సాధారణంగా పార్లమెంట్ సమావేశాల్లో లేనిది ఏది?

1) బడ్జెట్ సమావేశాలు　2) వేసవికాల సమావేశాలు

3) వర్షాకాల సమావేశాలు　4) శీతాకాల సమావేశాలు

**12.** రాజ్యసభలో ప్రాతినిధ్యం ఉన్న ప్రాంతాలేవి?

1) అండమాన్ నికోబార్ దీవులు, చండీగఢ్　2) దిల్లీ, పాండిచ్చేరి

3) డామన్ డయ్యూ, లక్షద్వీప్　4) దాద్రా నగర్‌హవేలీ, చండీగఢ్

**13.** లోక్‌సభ స్పీకర్ గురించి సరైన వాటిని గుర్తించండి.

1) స్పీకర్ తొలగింపు తీర్మానం చేయాలంటే 14 రోజులు ముందుగా నోటీసు ఇవ్వాలి.

2) లోక్‌సభ రద్దయినప్పటికీ స్పీకర్ తన పదవిలో కొనసాగుతాడు.

3) తన తొలగింపు తీర్మానం పరిశీలనలో ఉన్నప్పుడు స్పీకర్ సభలో ఉన్నప్పటికీ సభానిర్వహణ మాత్రం చేయకూడదు.

4) పైవన్నీ సరైనవే

**14.** లోక్‌సభ, రాజ్యసభలో కోరం (Quorum) ఏర్పడటానికి కావాల్సిన సభ్యుల సంఖ్య ఎంత?

1) 65, 35　2) 50, 30　3) 55, 25　4) 60, 30

**15.** పార్లమెంట్ సభ్యుడు కానప్పటికీ ఏ సభలోనైనా లేదా ఉమ్మడి సమావేశంలో పాల్గొనే హక్కు, ప్రసంగించే హక్కు కిందివారిలో ఎవరికి ఉంది?

1) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్　2) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

3) త్రివిధ దళాధిపతులు　4) అటార్నీ జనరల్

**16.** జతపరచండి:

A) సాధారణ బిల్లులు　1) విత్తసంబంధమైనవి

B) ద్రవ్య బిల్లులు　2) రాజ్యాంగంలోని అంశాలు

C) ఆర్థిక బిల్లులు　3) పన్నుల విధానం, పబ్లిక్ ఎక్స్‌పెండిచర్

D) రాజ్యాంగ సవరణ బిల్లులు　4) ఆర్థిక వ్యవహారాలకు సంబంధించని బిల్లులు

1) A-4, B-1, C-3, D-2　2) A-4, B-3, C-1, D-2

3) A-2, B-3, C-1, D-4　4) A-2, B-1, C-3, D-4

**17.** రాష్ట్రపతి ప్రసంగంపై పార్లమెంట్‌లోని రెండు సభలు చర్చించిన తర్వాత చేసే తీర్మానం ఏమిటి?

1) ధన్యవాద తీర్మానం　2) ప్రత్యేక హక్కుల తీర్మానం

3) సావధాన తీర్మానం　4) అభిశంసన తీర్మానం

**18.** లోక్‌సభ స్పీకర్ అధికారాలకు సంబంధించి కిందివాటిలో తప్పుగా పేర్కొన్నది ఏది?

1) ఒక బిల్లు ఆర్థిక బిల్లా, కాదా అని నిర్ణయించే అధికారం ఉంటుంది.

2) ఉభయసభల ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటుచేసే అధికారం ఉంటుంది.

3) సభలో టై ఏర్పడినప్పుడు స్పీకర్‌కు కాస్టింగ్ ఓటు వేసే అధికారం ఉంటుంది.

4) ఉభయసభల సంయుక్త సమావేశానికి స్పీకర్ అధ్యక్షత వహిస్తాడు.

**19.** ప్రతి సాధారణ బిల్లు చట్టంగా మారే ప్రక్రియలో చివరి దశ ఏది?

1) ద్వితీయ పఠనం　2) తృతీయ పఠనం　3) కమిటీ దశ　4) రాష్ట్రపతి ఆమోదం

**20.** రాజ్యసభ గురించి తప్పుగా పేర్కొన్నది ఏది?

1) ఇది రద్దుకాదు, నిరంతరం కొనసాగే శాశ్వత సభ.

2) ప్రతి రెండు సంవత్సరాలకు మూడోవంతు మంది సభ్యులు రిటైరవుతారు

3) రిటైర్ అయిన సభ్యులు తిరిగి ఎన్నిక కావడానికి అర్హత లేదు.

4) రాజ్యసభ సభ్యుల పదవీకాలం 6 సంవత్సరాలు

**21.** ఏ దశలో ఒక సభ బిల్లును ఆమోదించడమో లేదా తిరస్కరించడమో జరుగుతుంది?

1) ప్రథమ పఠనంలో 2) ద్వితీయ పఠనంలో 3) తృతీయ పఠనంలో 4) నాలుగో పఠనంలో

**22.** ద్రవ్యబిల్లు (Money Bill)కు సంబంధించి తప్పుగా పేర్కొన్నది ఏది?

1) రాష్ట్రపతి అనుమతితో లోక్‌సభలో ప్రవేశపెట్టాలి.

2) మంత్రివర్గ సభ్యుడు మాత్రమే ప్రవేశపెడతారు.

3) రాజ్యసభ 14 రోజుల్లోపు బిల్లుపై తన అంగీకారాన్ని తెలపాలి.

4) రాజ్యసభ ద్రవ్యబిల్లును తిరస్కరించవచ్చు లేదా సవరణలు ప్రతిపాదించవచ్చు.

**23.** పార్లమెంట్ ఉభయ సభల్లో ఏ సభలోనూ సభ్యుడు కానివారు ఎవరు?

1) లోక్‌సభ స్పీకర్ 2) లోక్‌సభ డిప్యూటీ స్పీకర్

3) రాజ్యసభ ఛైర్మన్ 4) రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్

**24.** కింది బిల్లులను సంబంధిత ఆర్టికల్స్‌తో జతపరచండి.

| | |
|---|---|
| A) ద్రవ్య బిల్లులు | 1) ఆర్టికల్ 117(1) |
| B) ఆర్థిక బిల్లులు -I | 2) ఆర్టికల్ 112 |
| C) ఆర్థిక బిల్లులు - II | 3) ఆర్టికల్ 110 |
| D) వార్షిక ఆర్థిక నివేదిక | 4) ఆర్టికల్ 117(3) |

1) A-3, B-4, C-1, D-2 2) A-2. B-1, C-4, D-3

3) A-3, B-1, C-4, D-2 4) A-2, B-4, C-1, D-3

**25.** కేంద్ర మంత్రి మండలి సమష్టిగా ఎవరికి బాధ్యత వహిస్తుంది?

1) రాష్ట్రపతికి 2) రాజ్యసభకి 3) లోక్‌సభకి 4) పైవారందరికీ

**26.** తాత్కాలిక స్పీకర్ (Protem Speaker) గురించి సరిగా పేర్కొన్న వాటిని గుర్తించండి.

A) కొత్త లోక్‌సభ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించడం ప్రొటెం స్పీకర్ ప్రధాన బాధ్యత.

B) ఈయనను నియమించేది, ప్రమాణస్వీకారం చేయించేది రాష్ట్రపతే.

C) కొత్త స్పీకర్ ఎన్నికైన తర్వాత ప్రొటెం స్పీకర్ పదవి ఉండదు.

D) స్పీకర్‌కు ఉన్న అధికారాలు ఈయనకు కూడా ఉంటాయి.

1) A, B, C 2) B, C, D 3) A, C, D 4) A, B, C, D

**27.** సాధారణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టేముందు బడ్జెట్ ప్రసంగం (Budget Speech) ఇచ్చేది ఎవరు?

1) రాష్ట్రపతి 2) లోక్‌సభ స్పీకర్ 3) ఆర్థికమంత్రి 4) ప్రధానమంత్రి

**28.** రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లో నిర్దేశించిన పార్లమెంట్ సభ్యుల అనర్హత వివాదాలను నిర్ణయించేది ఎవరు?

A) రాష్ట్రపతి B) లోక్‌సభ స్పీకర్ C) సుప్రీంకోర్టు D) రాజ్యసభ ఛైర్మన్ E) భారత ఎన్నికల సంఘం

1) A, C 2) B, D 3) A, E 4) C, E

**29.** ముందుగా ఊహించని విధంగా ఖర్చులు ఎదురైనప్పుడు పార్లమెంట్ అనుమతి పొందడానికి ముందే ఏ నిధి నుంచి రాష్ట్రపతి అవసరమైన మొత్తాన్ని మంజూరు చేస్తారు?

1) భారత సంచిత నిధి
2) భారత ప్రభుత్వ ఖాతా
3) అత్యవసర నిధి
4) భారత ఆగంతుక నిధి

**30.** 1931 లో చేసిన ప్రొవిన్షియల్ కలెక్షన్ ఆఫ్ టాక్సెస్ ప్రకారం పార్లమెంట్ ఆర్థిక బిల్లును ఎన్ని రోజుల్లో ఆమోదించాలి?

1) 75 2) 60 3) 50 4) 30

**31.** కింది ఆర్టికల్స్‌ను సంబంధిత వివరణలతో జతపరచండి.

A) ఆర్టికల్ 249 1) కొత్త ఉమ్మడి అఖిల భారత సర్వీసుల ఏర్పాటుకు రాజ్యసభ సిఫారసు
B) ఆర్టికల్ 123 2) పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశం ఏర్పాటు
C) ఆర్టికల్ 312 3) రాష్ట్ర జాబితాలోని అంశంపై రాజ్యసభ ప్రత్యేక తీర్మానం చేసే అధికారం
D) ఆర్టికల్ 108 4) పార్లమెంట్ సమావేశంలో లేనప్పుడు రాష్ట్రపతి ఆర్డినెన్స్‌లను జారీచేయడం

1) A-2, B-1, C-4, D-3
2) A-3, B-1, C-4, D-2
3) A-2, B-4, C-1, D-3
4) A-3, B-4, C-1, D-2

**32.** మంజూరు చేసిన మొత్తం (గ్రాంట్) ఆర్థిక సంవత్సరం చివరిలో కూడా ఖర్చుకాకపోతే, దాన్ని భారత సంచిత నిధికి తిరిగి జమ చేస్తారు. ఈ ప్రక్రియను ఏమంటారు?

1) మార్చ్ రష్
2) రూల్ ఆఫ్ లాప్స్
3) రూల్ ఆఫ్ ఎడ్జస్ట్‌మెంట్
4) రూల్ ఆఫ్ బడ్జెట్

**33.** లోక్‌సభలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వ్ చేసిన సీట్ల సంఖ్య ఎంత?

1) 79, 41 2) 82, 44 3) 84, 47 4) 86, 49

**34.** తప్పుగా పేర్కొన్న అంశాన్ని గుర్తించండి.

A) అభిశంసన తీర్మానం ఆమోదం పొందినా మంత్రిమండలి రాజీనామా చేయనక్కర్లేదు.
B) విశ్వాస తీర్మానంలో ఓడిపోతే ప్రభుత్వం రాజీనామా చేయాలి.
C) అన్ని తీర్మానాలపై (Motions) సభలో ఓటింగ్ పెట్టనవసరం లేదు. కానీ ప్రతిపాదనలకు (Resolutions) మాత్రం ఓటింగ్ అవసరం.
D) వాయిదా తీర్మానానికి రాజ్యసభలో అనుమతి ఉండదు.

1) A మాత్రమే 2) C మాత్రమే 3) B, D 4) అన్నీ సరైనవే

**35.** ప్రస్తుతం కొనసాగుతున్న లోక్‌సభ ఎన్నోది?

1) 14 2) 15 3) 16 4) 17

**36.** అవిశ్వాస తీర్మానం గురించి కిందివాటిలో సరైనవి గుర్తించండి.

A) ప్రభుత్వాన్ని తొలగించడానికి ప్రతిపక్షాలు లోక్‌సభలో ప్రవేశపెట్టే తీర్మానం ఇది.
B) కనీసం 50 మంది లోక్‌సభ సభ్యుల సంతకాలతో స్పీకర్‌కు 14 రోజుల ముందు నోటీసు ఇవ్వాలి.
C) రెండు అవిశ్వాస తీర్మానాల మధ్య ఉండాల్సిన కనీస కాలవ్యవధి 6 నెలలు.
D) పార్లమెంట్ నిబంధనల్లో మాత్రమే ఉన్న దీని గురించి రాజ్యాంగంలో ఎలాంటి ప్రస్తావన లేదు.

1) A, B, C
2) A, B, D
3) A, C, D
4) A, B, C, D

**37.** కిందివారిలో నిర్ణాయక ఓటు/ కాస్టింగ్ ఓటు వేసే అధికారం ఎవరికి ఉంది?

A) రాష్ట్రపతి B) ఉపరాష్ట్రపతి C) లోక్‌సభ స్పీకర్

D) ప్రధాని E) రాజ్యసభ ఛైర్మన్

1) A, D 2) C, E 3) B, D 4) D, C, E

**38.** ఆంతరంగిక అత్యవసర పరిస్థితి కారణంగా ఎన్నో లోక్‌సభ గడువును 5 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాలకు పెంచారు?

1) 4 2) 5 3) 6 4) 7

**జవాబులు**

1-3; 2-3; 3-2; 4-4; 5-1; 6-4; 7-4; 8-1; 9-2; 10-4; 11-2; 12-2; 13-4; 14-3; 15-4; 16-2; 17-1; 18-2; 19-4; 20-3; 21-3; 22-4; 23-3; 24-3; 25-3; 26-4; 27-3; 28-2; 29-4; 30-1; 31-4; 32-2; 33-3; 34-4; 35-3; 36-4; 37-2; 38-2.

**- టి. రామకృష్ణ**

www.eenadupratibha.net
www.eenadupratibha.net